గంజాయి, పశువుల అక్రమ రవాణాపై చర్యలు

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

మాట్లాడుతున్న ఏఎస్పీ

ఏటూరునాగారం, మార్చి 15 : గంజాయి నిర్మూలన, పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో శనివారం మాట్లాడారు. గత ఏడాది పశువులు అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై పది కేసులు నమోదు చేసి 162పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 169పశువులను సంరక్షించి పది కేసులు నమోదు చేసి, 26మంది నేరస్తులను అరెస్టు చేసినట్లు వివరించారు. గత ఏడాది 48కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని 37మంది నేరస్తులను అరెస్టు చేశామని, ఈ ఏడాది రెండున్నర కేజీల గంజాయిని పట్టుకుని నలుగురిపై కేసు నమోదు చేశామన్నారు. గంజాయి రహిత సమాజం కోసం తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో గంజాయి నిర్మూలనకు యాంటీ డ్రగ్ వారియర్స్ పేరుతో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. గంజాయి కేసులో ఉన్న పాత నేరస్తులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు

సుబేదారి, మార్చి 15 : విధులకు ఆటంకం కలిగించి దురుసుగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై శనివారం ములుగు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. పక్కా సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.. శుక్రవారం జరిగిన హోలీ పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న వైన్స్ షాపు వద్ద గొడవ జరుగుతున్నదనే సమాచారం మేరకు ట్రైనీ ఎస్సైతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు విధుల్లో ఉన్న సదరు ట్రైనీ ఎస్సైతో పాటు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించారు. పోలీసులు నచ్చజెప్పిన వినిపించుకోకుండా వాగ్వాదానికి దిగారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులైన లక్కి అనిల్‌కుమార్‌తో పాటు జక్కుల రేవంత్‌యాదవ్‌పై కేసు నమోదు చేశారు. కాగా, వైన్స్ షాపు వద్ద జరిగిన సంఘటపై పోలీసులు సీసీ పుటేజీలను సైతం సేకరించినట్లు సమాచారం. జరిగిన సంఘటనలో పైఇద్దరితో పాటు మరి కొంత మంది ఉన్నట్లయితే వారిపై సైతం కేసు నమోదు చేయనున్నట్లు తెలిసింది.

వినియోగదారులకు హక్కులు, బాధ్యతలుంటాయి

భూపాలపల్లి జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఆర్డీవో నరేశ్

భూపాలపల్లి రూరల్, మార్చి 15: వినియోగదారులకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఆర్డీవో నరేశ్ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు. నాణ్యమైన ఉత్పత్తులు, సరైన ధర, భద్రతా ప్రమాణాలు కలిగిన వస్తువులు పొందడం వినియోగదారుల హక్కు అన్నారు. వస్తువులపై అవగాహన కలిగి విక్రయాల్లో మోసాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అనంతరం వినియోగదారుల హక్కులు, నాణ్యమైన వస్తువులు, వస్తు తూకంలో అక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఏవో వీరునాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవి రాథోడ్, లీగల్ మెట్రాలజీ టెక్నికల్ అసిస్టెంట్ డీ రాజగోపాల్, డీఈవో కార్యాలయ ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లయ్య, డీలర్స్ రాధాకృష్ణ, భద్రయ్య పాల్గొన్నారు.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

ములుగురూరల్/ఏటూరునాగారం : వస్తువులు కొనుగోలు చేయడంలో వినియోగదారులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక అన్నారు. కళాశాలలో శనివారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, పీ భాస్కర్, నవీన్, పీ జ్యోతి, ఫాతిమా, సంపత్, మున్నీ, రమేశ్, జీవవేణి, విద్యార్థులు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హక్కులపై వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిల్లా అధ్యక్షుడు మల్లయ్య, సభ్యులు రమేశ్, రంజిత ఉపాధ్యాయులు ఉన్నారు.

బీసీ నిరుద్యోగులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

భూపాలపల్లి రూరల్, మార్చి 15 : హైదరాబాద్ తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ బీసీ యువతీ యువకులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకింపేట్‌లో ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి టీ శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి పాసై, 18 నుంచి 45 ఏండ్ల మధ్య వయుస్సు గల నిరుద్యోగులు ఉచిత డ్రైవింగ్ శిక్షణకు కోసం మార్చి 31 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. శిక్షణ కాల వ్యవధి 38 రోజులు ఉంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత అభ్యర్థులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTek

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/ RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

శ్రీ లక్షిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

WANTED

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఆరు గ్యారెంటీల అమల్లో రేవంత్ రెడ్డి అస్త్ర సన్యాసం

- కరకట్ట నిర్మాణంలో జాప్యమెందుకు ?
- జంపన్నవాగులో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి
- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీ నర్సింహారావు, పాల్గొన్న నాయకులు

ఏటూరునాగారం, మార్చి 15 : ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అస్త్ర సన్యాసం పుచ్చుకున్నారని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు అన్నారు. మండలకేంద్రంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బంధు, రుణమాఫీ ఇచ్చేందుకు కట్టుబడి లేడన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ. 33 కోట్ల నిధులు రాగా వాటిని ఎలాంటి గ్రామ సభలు నిర్వహించకుండానే ఆంధ్రా కాంట్రాక్టర్లకు అప్పగించారని, వెంటనే గ్రామ సభలు నిర్వహించిన తర్వాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్తగా టాయిలెట్స్ మంజూరు అయ్యాయని, మరికొన్ని సున్నాలు వేసి బిల్లులు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో జరిగిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 133 కోట్ల గోదావరి కరకట్ట పనులు నేటికి చేపట్టకుండా జాప్యంచేస్తున్నారని ఆరోపించారు. జంపన్నవాగులో ఏర్పాటు చేస్తున్న ఇసుక క్వారీలతో గ్రామానికి ప్రమాదంగా ఉందని, వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక పంట భూములు కోతకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులు సాగు చేస్తున్న మిర్చి పంటకు ధరలేక విలవిలాడుతున్నారని, కనీసం మద్దతు ధరకూడా ప్రకటించడంలేదని ధ్వజమెత్తారు. క్వింటాకు రూ. 25వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల క్రితం దొడ్ల వాగుపై వంతెన కొట్టుకపోయిందని, కొండాయిలో వరదకు అనేక మంది చనిపోయారని, అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క కన్నీరు పెట్టిందని, బాధితుల కన్నీరు తుడవాలన్నారు. జంపన్నవాగుపై బ్రిడ్జినిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులు, గిరిజనేతరులకు కూడా పట్టాలు ఇస్తామని చెప్పి 15 నెలలు గడిచినా పరిష్కారించలేదన్నారు. కమలాపురంలోని ఏపీ రేయాన్స్ కార్మికులు వేతనాలకు నోచుకోకుండా ఉన్నారని కనీసం వారిని ప్రభుత్వం పట్టించుకోదాంటూ నిలదీశారు. ములుగు జిల్లాలో మల్లంపల్లి మండలం, ఏటూరునాగారంలో ఆర్డీవో కార్యాలయం మంజూరు లాంటివి తమ ప్రభుత్వమే చేసిందని, ఈ ప్రభుత్వం తామే చేసినట్లుగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ సోనియా గాంధీ కాళ్లు పట్టుకుంటే తెలంగాణ ఇచ్చినట్లు చెబుతున్నారని, తెలంగాణ సాధించుకోవడంలో బొంతపురుగును ముద్దాడుతామని కేసీఆర్ ఆనాడే చెప్పాడన్నారు. వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీను కాళ్లు పట్టుకుంటే అమలు చేస్తారా అంటూ ఆయన ప్రశ్నించారు. సమావేశంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాకు చెందిన పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, నాయకులు గోవింద్ నాయక్, నూతి కృష్ణమూర్తి, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌కుమార్, ఖాజాపాషా, కుడుముల లక్ష్మీనారాయణ, తాటి కృష్ణ, తాడూరి రఘు, గండపెల్లి నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, సుబ్బుల సమ్మయ్య, ఈసం రామ్మూర్తి, జాడి భోజారావు, మాదిరి రామయ్య, దొడ్డ కృష్ణ, బట్టు రమేశ్, కోటట, రాజేశ్, ఇట్టం నాగరాజు, సాగర్, చిలకమర్రి రాజేందర్, పూజారి కిషోర్, ఎగ్గడి కోటయ్య, చిలుముల రాంబాబు, సుక్కాని శ్రీను, వెంకన్న, ఎస్కే కుర్బాన్ పాల్గొన్నారు.


జంగాలపల్లిలో వలసకూలీలతో మాట్లాడుతున్న అధికారులు

వాజేడు పీహెచ్‌సీని సందర్శించిన రాష్ట్ర అధికారులు

వాజేడు, మార్చి 15 : మండలకేంద్రంలోని పీహెచ్‌సీని శనివారం రాష్ట్ర ఎంటమాలాజీ అధికారుల బృందం సందర్శించారు. పీహెచ్‌సీలోని ల్యాబ్ రికార్డులు పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మలేరియా కేస్ పాజిటివ్ వచ్చిన జంగాలపల్లి గ్రామంలోని వలస కూలీల వద్దకు వెళ్లి వారి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అందరికీ పరీక్షలు చేసి దోమల మందు పిచికారి చేయాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంటమాలాజీ టీం అసిస్టెంట్ డైరెక్టర్ ఈ నాగయ్య, అజయ్‌కుమార్, మురళీ, వాజేడు హెల్త్‌సూపర్ వైజర్‌కోటిరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఏటూరునాగారం : కాన్షీరాం చిత్రపటం వద్ద కేక్‌కట్ చేస్తున్న డీఎస్పీ సభ్యులు

ఘనంగా కాన్షీరాం జయంతి

ఏటూరునాగారం/వాజేడు/కృష్ణకాలనీ, మార్చి 15 : బహుజన రాజకీయ యుద్ధవీరుడు కాన్షీరాం జయంతి వేడుకలను ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో చేపట్టారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు రాజ్యాన్ని ఏర్పాటు చేసిన విప్లవకారుడిని మర్చిపోలేమన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురేశ్ పాల్గొన్నారు. అలాగే వాజేడు మండలంలోని కొప్పుసూరులో బీఎస్పీ నాయకుడు జనగం కేశవరావు ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముత్తయ్య, మానస, గౌరీదేవి, సరబాబు, సునీల్, అనిల్, సకేత్ పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాన్సీరాం జయంతి వేడుకలు, ధర్మ సమాజ్ పార్టీ రెండో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ నాయకులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిట్యాల శ్రీనివాస్, కండె రవి, మంద రమేశ్, బొజ్జపల్లి మహర్ష పాల్గొన్నారు.

'ప్రజావాణి'ని వినియోగం చేసుకోవాలి

మొగుళ్లపల్లి, మార్చి 15 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

యువతతో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

వెంకటాపూర్, మార్చి 15 : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, సన్మార్గంలో పయనించాలని ములుగు డీఎస్పీ రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని పాత నేరస్తులతోపాటు అనుమానితులకు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్‌కు డీఎస్పీ రవీందర్ హాజరై మాట్లాడారు. యువత శ్రద్ధగా చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీఎస్పీతోపాటు సీఐ శంకర్, ఎస్సై సతీశ్ సిబ్బందితో వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమై ప్రమాదాల నివారణపై చర్చించారు.

కేన్ మొక్కల రక్షణ అందరి బాధ్యత

ప్రొఫెసర్ డాక్టర్ అనిశెట్టి శ్రీధర్

కేన్ మొక్కలను పరిశీలిస్తున్న ఆయుర్వేద కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

వెంకటాపూర్, మార్చి 15 : రాష్ట్రంలో అరుదైన వృక్షసంపద అయిన కేన్ మొక్కల ప్రాం తాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ ఆయుర్వేద కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిశెట్టి శ్రీధర్ అన్నారు. మండలంలోని పాలంపేట గ్రామంలోని కేన్ మొక్కల ప్రాంతాన్ని శనివారం వృక్షశాస్త్ర పరిశోధకుడు, కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ డాక్టర్ సుతారి సతీశ్, ఆయుర్వేద కళాశాల అధ్యాపకురాలు అనంతలక్ష్మితో కలిసి ఆయన కేన్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న కేన్ ప్రాంతంలో 125 జాతుల ఆయుర్వేద మందు మొక్కలు ఉన్నాయని, వివిధ రకాల వ్యాధులను నయం చేయడానికి వీటిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. 52ఎకరాల్లో ఉన్న కేన్ ప్రాంతాన్ని కాపాడుకొని ఆరోగ్య భారతను నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోజురోజుకు తరిగిపోతున్న కేన్ ప్రాంతాన్ని రక్షించడానికి అధికారులు సత్వరమే ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. డాక్టర్ సతీశ్ మాట్లాడుతూ 51ఎకరాల చుట్టూ ట్రెంచ్ కొట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కేన్ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్ జోన్‌గా ప్రకటించి, కెనోపి వాక్ పేరుతో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో పరిశోధన బృందం సభ్యులు డాక్టర్ నిఖిత, డాక్టర్ కృష్ణసాయి, డాక్టర్ ఆకాశ్, డాక్టర్ సుమ తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికలో అందుబాటులో లేని అధికారులు

ఇబ్బందులు పడుతున్న రైతులు

తాళం వేసి ఉన్న రైతు వేదిక భవనం

తాడ్వాయి, మార్చి 15 : రైతులకు మేలు చేసేందుకు ఏర్పాటు చేసిన రైతు వేదిక భవనానికి రావడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులకు అందుబాటులో ఉండాల్సిన వ్యవసాయశాఖ అధికారులు ఇళ్లకే పరిమితం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట రుణాల కోసం, అకౌంట్ మార్పిడితోపాటు పంటలలో తెగుళ్ల నివారణకు సలహాలు ఇచ్చే అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులను ఆశ్రయిస్తున్నారు. దీంతో అధిక మోతాదులు మందులు వినియోగించాల్సి రావడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. మండలానికి ఒక ఏవోతో పాటు ముగ్గురు ఏఈవోలు ఉన్నారు. గత 15రోజుల నుంచి మండలకేంద్రంలోని రైతు వేదిక భవనానికి అధికారులు రాకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అంకితభావంతో పనిచేయాలి : జీఎం

నూతన ఉద్యోగులతో ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, మార్చి 15 : కార్మికులు క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి సంస్థ ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని జీఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సింగరేణి సంస్థలో నూతనంగా ఉద్యోగం సాధించిన 26 మందికి శనివారం తన కార్యాలయంలో జీఎం ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసి మాట్లాడారు. సంస్థలో యువ శక్తి పెరుగుతున్నదని, రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డీవైపీఎం గుండు రాజు, పీవో శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు రాంచందర్, బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోటి తలంబ్రాల శోభాయాత్ర

గోటి తలంబ్రాల శోభాయాత్ర

గణపురం, మార్చి 15: మండలంలోని ధర్మరావుపేటలో శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. 41 రోజులుగా భక్తుల సహకారంతో గోటితో వలిసిన తలంబ్రాలను (బియ్యాన్ని) శనివారం గ్రామంలోని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షుడు ఆకుల సుభాశ్ మాట్లాడుతూ గోటి తలంబ్రాల కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కోరె రవి, ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ ఆరె సమ్మయ్య, అక్కపెల్లి రామకృష్ణ, మంతుర్తి భద్రయ్య, దూడ సతీశ్, చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. శోభాయాత్ర అనంతరం గోటి తలంబ్రాలను భద్రాచలం రామాలయానికి అందించినట్లు చెప్పారు.

వేసవిలో జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి

అధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

ములుగురూరల్, మార్చి 15 : వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు సూచించారు. శనివారం ములుగులో వైద్యాధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడదెబ్బ నుంచి రక్షణ కల్పించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్, వైద్యాధికారులు శ్రీకాంత్, పవన్‌కుమార్, రణధీర్, సంపత్‌రావు, నరహరి,వైద్య సిబ్బంది ఉన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

మొగుళ్లపల్లి, మార్చి 15 : మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలకు కొలిన్స్ ఏరోస్పేస్ సంస్థ రూ.2 లక్షల విలువైన క్రీడా సామగ్రిని శనివారం అందజేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిది పోలినేని రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి క్రీడా సామగ్రి అందజేసినట్లు చెప్పారు. ఇన్‌చార్జి హెచ్ఎం భాగ్యశ్రీ, ఉపాధ్యాయులు గుండెల్లి రాజయ్య, వెంకన్న, కల్యాణి, సురేందర్, లలిత, శ్రీకళ పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలిస్తున్న రాజయ్య

టేకుమట్ల, మార్చి 15 : రాష్ట్రంలో సాగు నీరు లేక, భూగర్భ జలాలు అడగంటిపోయి పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. శనివారం ఆయన మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ చలివాగు, మానేరు వాగులో నీరు లేక పొట్ట దశలో వరి ఎండిపోయే దశలో ఉందన్నారు. ఈ ప్రాంత రైతుల కోసం డీబీఎం 38 కెనాల్ ద్వారా నీరు అందించి పంటలు కాపాడాలని రైతులు మొర పెట్టుకున్నా ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. చలివాగు, మానేరు వాగుల్లోకి నీరు వదలక పోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అని, ఇకనైనా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతులు గజ్జి రాజయ్య, ఇచ్చంతుల రాజకుమార్, మోద ప్రభాకర్, పెద్దవేణి రమేశ్, ఇప్పకాయల శ్రీనివాస్, కొమ్మెర రవీందర్, కొమురయ్య ఉన్నారు.

స్వామి వారికి ఉంజల్ సేవా

గజ వాహనంపై ఊరేగిన నరసింహుడు

రేగొండ, మార్చి 15 : కోటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం గజ వాహనంపై ఊరేగించి, ఆలయ మాఢ వీధులతో పాటు, గ్రామ పుర వీధులో ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామి వారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం నర్సన్నకు ఉంజల్ సేవలు నిర్వహించి, తులాభారం వేశారు. భక్తులు ప్రభ బండ్లు, ఏనుగు బండ్లతో మొక్కులు చెల్లించుకున్నారు.

దుకాణాల్లో తనిఖీలు

దుకాణంలో డాగ్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు

గోవిందరావుపేట, మార్చి 15 : మండలకేంద్రంలోని పలు కిరాణ దుకాణాల్లో ఎస్సై కమలాకర్, పోలీసులు స్నైఫర్ డాగ్‌తో తనిఖీలు చేశారు. ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో భాగంగా ఈ తనిఖీలు చేశామన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను సరఫరా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాంబయ్య కుటుంబ సభ్యులతో ఎస్పీ శబరీశ్

హోమ్‌గార్డును సన్మానించిన ఎస్పీ

ములుగురూరల్, మార్చి 15 : పదవీ విరమణ పొందిన హోమ్ గార్డు సాంబయ్యను ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ శనివారం తన కార్యాలయంలో సన్మానించారు. 40యేళ్లపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందాడని సాంబయ్య సేవలను ఎస్పీ కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ స్వామి, సాంబయ్య కుటుంబ సభ